హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు

రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ

హైదరాబాద్, మార్చి 19(నమస్తే తెలంగాణ): అమెరికాకు చెందిన ఫాస్ట్-ఫుడ్ సేవలు అందిస్తున్న మెక్ డొనాల్డ్స్..హైదరాబాద్‌లో అంతర్జాతీయ కార్యాలయాన్ని తెరవబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అధికారిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మెక్‌డొనాల్డ్ చైర్మన్, సీఈవో క్రిస్ కెంప్జిన్స్కితోపాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ గ్లోబల్ ఆఫీస్‌తో 2 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డొనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవటం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సంస్థకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులనుంచి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. దీంతో రైతుల ఆదాయం పెరగనున్నదని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మెక్‌డొనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్జిన్స్కి మాట్లాడుతూ..హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలుండటంతో తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డొనాల్డ్స్ అవుట్ లెట్లు ఉన్నాయి.

ఆన్‌లైన్ గేమింగ్‌కు యమ క్రేజ్

2029కల్లా 9 బి.డాలర్లకు ఆదాయం: తాజా నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 19: దేశంలో ఆన్‌లైన్ గేమింగ్‌కు రోజురోజుకూ క్రేజ్ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే 2029కల్లా ఆన్‌లైన్ గేమింగ్ రంగం ఆదాయం రెండింతలకు పైగా ఎగిసి 9.1 బిలియన్ డాలర్లకు చేరవచ్చని బుధవారం రియల్ మనీ గేమింగ్ వేదిక వింజో గేమ్స్, ఐఈఐసీ సంయుక్తంగా విడుదల చేసిన ఓ నివేదిక అంచనా వేసింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ (జీడీసీ)లో ఈ రిపోర్టును ఆవిష్కరించారు. కాగా, గత ఏడాది భారతీయ ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ రెవిన్యూ 3.7 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇక ఆన్‌లైన్ గేమ్‌లలో రియల్ మనీ గేమ్స్‌దే హవా అని కూడా తాజా రిపోర్టు తెలియజేసింది. మార్కెట్‌లో సుమారు 86 శాతం రియల్ మనీ గేమ్‌లదే వాటా అని చెప్పింది. దేశంలో 591 మిలియన్ గేమర్లున్నారని, మొత్తం గ్లోబల్ గేమర్లలో ఇది దాదాపు 20 శాతమని పేర్కొన్నది. 1,900 గేమింగ్ కంపెనీలుండగా.. 1.3 లక్షల నిపుణులు వీటిలో పనిచేస్తున్నారని కూడా ఈ రిపోర్టు వెల్లడించింది. ఈ రంగంలోకి 3 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) వచ్చాయి.

లాభాల జోష్‌లో మార్కెట్లు

సెన్సెక్స్ 148, నిఫ్టీ 73 పాయింట్లు వృద్ధి

ముంబై, మార్చి 19: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో దూసుకుపోతున్నాయి. మూడోరోజూ సూచీలకు మదుపరుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో బుధవారం బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 147.79 పాయింట్లు పుంజుకొని 75,449.05 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 267.12 పాయింట్లు ఎగిసింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 73.30 పాయింట్లు పెరిగి 22,907.60 వద్ద నిలిచింది. అంతకుముందు సోమ, మంగళవారాల్లోనూ మార్కెట్లు ఎగబాకిన విషయం తెలిసిందే. కాగా, ఇన్నాళ్లూ దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్న విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ).. పెట్టుబడులకు దిగడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ షేర్లూ ఆకట్టుకోవడం కలిసొచ్చింది.

పరిశ్రమకు మొండిచేయి

- బడ్జెట్‌లో కేటాయించింది 3527 కోట్లే
- పెండింగ్ సబ్సిడీలే 2500 కోట్లు
- కొత్త పారిశ్రామిక వాడలకు భూమేది?

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): పారిశ్రామికరంగానికి ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నది. ఇప్పటికే సబ్సిడీలకోసం రూ.2,500 కోట్ల బకాయిలు చెల్లించాల్సివుండగా..2025-26 బడ్జెట్‌లో పరిశ్రమల శాఖకు రూ.3,527 కోట్లు మాత్రమే కేటాయించింది. వీటిలో మూడో వంతు సబ్సిడీలకే చెల్లించాల్సి వుంటుంది. దీంతో పేరుకుపోయిన బకాయిలు విడుదలవుతాయో, లేదో అనే సందేహాలు పారిశ్రామిక వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. వీటితో పాటు అనేక కొత్త పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం విశేషం. తాజా బడ్జెట్‌లో పరిశ్రమలు, వాణిజ్య శాఖకు ఎస్టాబ్లిష్‌మెంట్ పద్దు కింద రూ.115 కోట్లు, స్కీమ్‌లకు రూ.3,783 కోట్లు కలిపి మొత్తం రూ.3,527 కోట్లు కేటాయించింది. ఇందులో ప్రోత్సాహకాలకు రూ.1,730 కోట్లు, గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలకు రూ.1,049.50 కోట్లు, మూలధన పనులకు రూ.371 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.137.5 కోట్లు ప్రతిపాదించింది. వచ్చే ఐదేండ్లలో రూ.4,000 కోట్లతో 25 వేలకుపైగా కొత్త ఎంఎస్ఎంఈ పరిశ్రమలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపింది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుచేస్తామని, ఇందులో యాంటీ బయోటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ తదితర వాటికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. పారిశ్రామిక వికేంద్రీకరణే లక్ష్యంగా 2050 నాటికి రాష్ట్రమంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే ఉద్దేశంతో మెగా మాస్టర్‌ప్లాన్-2050ని రూపొందించినట్టు వెల్లడించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, ఫుడ్‌ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్‌వేర్, చేనేత, ఆభరణాలు తదితర క్లస్టర్లను ఏర్పాటుచేసి పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతోపాటు హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్ ఎన్‌హెచ్-163కి ఇరువైపులా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపింది. అయితే కొత్త పారిశ్రామికవాడల ఏర్పాటుకు భూసేకరణ సమస్యగా మారింది. భూసేకరణ విషయంలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ప్రభుత్వం అసైన్డ్‌భూములు, పచ్చని పంట పొలాలను పారిశ్రామికవాడలుగా మార్చేందుకు వరుస నోటిఫికేషన్లను జారీచేస్తున్నప్పటికీ, రైతులు మాత్రం తమ భూములు వదులుకునేందుకు ససేమిరా అంటున్నారు.

వాహన ధరలకు రెక్కలు!

ధరలు పెంచుతున్నట్లు ప్రకటించిన హ్యుందాయ్, హోండా

న్యూఢిల్లీ, మార్చి 19: వాహన ధరలకు మళ్లీ రెక్కలు వచ్చాయి. మరో రెండు సంస్థలు తమ వాహన ధరలను పెంచబోతున్నట్లు తాజాగా ప్రకటించాయి. ఇప్పటికే పలు ఆటోమొబైల్ సంస్థలు వాహన ధరలు పెంచుతున్నట్లు ప్రకటించగా..తాజాగా ఈ జాబితాలోకి హ్యుందాయ్, హోండాలు కూడా చేరాయి. ఏప్రిల్ నుంచి ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నట్లు పేర్కొన్నాయి. ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వస్తున్నదని ఇరు సంస్థలు ప్రకటించాయి. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా తన వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు కమోడిటీ ధరలు, నిర్వహణ ఖర్చులు అధికం కావడంతో సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. జనవరి నెలలో వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సంస్థ రూ.5.98 లక్షల నుంచి రూ.46.3 లక్షల లోపు ధర కలిగిన పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, హోండా కార్స్ ఇండియా కూడా ధరలను సవరిస్తున్నట్లు తెలిపింది.

ఆగని బంగారం పరుగు

తులం రూ.91,950 • రూ.1,03,500 పలికిన కిలో వెండి

దేశీయ మార్కెట్‌లో సరికొత్త స్థాయికి రేట్లు

న్యూఢిల్లీ, మార్చి 19: బంగారం ధరలు రోజుకో రికార్డును నెలకొల్పుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బుధవారం మరో సరికొత్త స్థాయిని గోల్డ్ రేటు అందుకున్నది. 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.92 వేలను సమీపించింది. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో ఏకంగా రూ.91,950గా నమోదైంది. మంగళవారం ముగింపుతో పోల్చితే రూ.700 ఎగిసింది. గత 6 రోజులుగా ధరలు పెరుగుతూనే ఉండగా.. ఈ మూడు రోజుల్లోనే తులం రూ.2,500 ఎగబాకడం గమనార్హం.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం రేట్లు పరుగులు పెడుతున్నాయి. అయితే ఢిల్లీతో పోల్చితే కాస్త తక్కువగానే ఉంటున్నాయి. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా ఆభరణాల బంగారం) 10 గ్రాములు రూ.82,900గా ఉన్నది. 24 క్యారెట్ రూ.90,440 పలికింది. మంగళవారంతో చూస్తే.. వరుసగా రూ.400, రూ.440 పుంజుకున్నాయి. పెండ్లిళ్ల సీజన్ దగ్గరకొస్తుండటంతో హోల్‌సేల్ జ్యుయెల్లర్స్, రిటైల్ వ్యాపారులు, కస్టమర్ల నుంచి డిమాండ్ కనిపిస్తున్నదని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ అటు ఇన్వెస్టర్ల నుంచే ఆదరణ పెరగడంతో ధరలు దౌడు తీస్తున్నాయని ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌ను నిపుణులు విశ్లేషిస్తున్నారు.

వెండి ధరలూ పైపైకే..

మార్కెట్‌లో బంగారంతోపాటు వెండి ధరలూ విజృంభిస్తున్నాయి. కిలో వెండి ధర రూ.1,000 అందుకొని ఆల్‌టైమ్ హై రికార్డును సృష్టిస్తూ రూ.1,03,500 పలికింది. కేవలం రెండు రోజుల్లోనే రూ.2,300 పుంజుకోవడం విశేషం. సాధారణ కస్టమర్లతోపాటు పారిశ్రామిక వర్గాల నుంచి ఆదరణ లభిస్తుండటం ధరలను ఎగదోస్తున్నదని ట్రేడర్లు అభిప్రాయపడుతున్నారు.

గ్లోబల్ మార్కెట్‌లో..

గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ బంగారం 3,039.22 డాలర్లుగా నమోదైంది. ఒకానొక దశలో మునుపెన్నడూ లేనివిధంగా 3,045.39 డాలర్లుగా నమోదవడం గమనార్హం. ఇక ఫ్యూచర్స్ ట్రేడ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఏప్రిల్ డెలివరీకి రూ.88,745 పలికింది.

హైదరాబాద్-వియత్నాం మధ్య డైరెక్ట్ ఫ్లైట్

ప్రారంభించిన వియట్‌జెట్ విమానయాన సంస్థ

హైదరాబాద్, మార్చి 19: వియత్నాం వెళ్లే విమాన ప్రయాణికులకు మరో సర్వీసు అందుబాటులోకి వచ్చింది. వియట్‌జెట్.. వియత్నాంకు డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసును బుధవారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. వారానికి రెండు రోజులు మంగళ, శనివారాల్లో ఈ సర్వీసు నడుపుతున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి మంగళవారం వియత్నాంలోని హోచిమిన్ నగరంలో రాత్రి 7.40 గంటలకు బయలుదేరే వీజే-1803 విమాన సర్వీసు హైదరాబాద్‌కు రాత్రి 10.35 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి ఆ మరుసటి రోజు ఉదయం 5.30 గంటలకు (భారత్ కాలమానంకంటే వియత్నాం కాలమానం 1.30 గంటలు ముందుంటుంది) హోచిమిన్ సిటీకి చేరుకోనున్నది.

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.00 AM, 2.00 PM
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,2.30,6.30,10.00

PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,11.15,2.40,8.10,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.10,7.45,10.50 PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35,1.40,7.55,11.00
PVR ఇనిషియేటివ్‌మాల్ - మాదాపూర్ 10.05,1.10,4.00,7.35,10.40
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.40,1.45,4.50,7.55,11.00
PVR గచ్చిబౌలి - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,1.25,4.30,7.35,10.40
PVR ప్రెస్టేజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి 10.10,4.35,7.35,10.40
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,1.40,7.55,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.05,1.10,7.25,10.30
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.15,4.40,7.45,10.50
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.10,4.10,7.15,10.20
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.10,1.05,4.10,7.15,10.20
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.10,1.05,4.10,7.15,10.20
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.05,4.10,7.15,10.20
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 10.30,1.35,8.15,11.20
Cinepolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 10.00,2.05,4.10,7.15,10.20
INOX బనాక్స్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 10.20,1.25,4.30,7.35,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.30,7.40,10.40
INOX పద్మనెక్లెస్ మాల్ - కవాడిగూడ 10.00,1.05,4.30,7.40,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.45,4.50,7.55,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 10.30,1.35,7.55,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30,1.35,7.55,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,7.45,10.50 PM
లక్ష్మీధరసినిమా - మియాపూర్ 10.15,7.45,10.50 PM
AMB ఎఎంబి - మౌలాలి 10.00,1.00,2.15,4.007.00,10.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,7.25,10.20
ASIAN సిటీ సెంట్రల్ - ఎల్‌బీనగర్ 10.40,1.35,7.25,10.20
ASIAN సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.40,1.35,7.25,10.20
ASIAN సినీమాక్స్ - కాప్రా 10.30,1.25,7.20,10.25
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
విజయలక్ష్మి - ఎల్‌బీనగర్ 11.00,4.30,7.30 PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,7.5010.50
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00,9.00 PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,6.30,9.30PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,6.00,9.00 PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,7.30,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.40,1.35,7.25,10.20
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.30,7.25,10.20
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.30
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 11.00 AM 6.00 PM
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
శ్రీలక్ష్మీఇంద్రనాగేంద్ర -కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
బితర్ హైటెక్స్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
తాళ్ళూరి ఎ/సి-ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సినీమాస్- ఖైరతాబాద్ 11.15,6.30,9.30
వివిఎస్ శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రియ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
రేపటి నుండి
ముక్తారామకృష్ణ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00

వరంగల్ జిల్లా
రాధిక 70 ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC మూర్కనామందిర్ ఎ/సి - మహబూబాబాద్
SVC దేవి ఎ/సి - జనగాం
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
భవాని ఎ/సి - కాజీపేట్
ఉర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయదీలక్ష్మి ఎ/సి - పరకాల
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపేడ
తిరుమల ఎ/సి - ములుగు

ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కకాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎఎశ్రీనివాస - కరీంనగర్
ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్
ఎబిఆర్‌భారత్ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
ఐమల్ ఎ/సి - సిరిసిల్ల
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ ఎ/సి - మంథని
సంగీత ఎ/సి - పెద్దపల్లి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
సర్వరాజ్ - హుజూరాబాద్
యూరత ఎ/సి - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
లలితమహల్ - నిజామాబాద్
ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ మేజుమాల్ - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
మీశాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ

మహబూబాబాద్ జిల్లా
ఎఎంఆర్ తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
SVC వెంకటేశ్వర - గద్వాల్
రంగ 70 ఎ/సి - వనపర్తి
SVC రామకృష్ణ - షాద్‌నగర్
పవనాయంబ -ముక్తిపాడు
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - వికారాబాద్

నల్గొండ జిల్లా
SVC సర్వరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విస్తోష్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
సవ్య ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస ఎ/సి - కోదాడ
పద్మధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
సుజన ఎ/సి - చిట్యాల

ఆదిలాబాద్ జిల్లా
సర్వరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహసంద - లక్సెట్టిపేట్

మెదక్ జిల్లా
సాయిదత్త 35 ఎ/సి - మెదక్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
పితార 70 ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి జిల్లా
శైలజ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ల

రాయచూరు
మిరజ్ ఎ/సి - రాయచూర్
పూర్ణిమ ఎ/సి - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొండాభంగమేశ్వరి - సింధనూర్

దిగిరాని ఇసుక ధరలు

- ధరలు తగ్గించడంలో అధికారుల వైఫల్యం
- ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించని సర్కారు

హైదరాబాద్, ఫిబ్రవరి 27(నమస్తే తెలంగాణ): ఇసుక ధరల నియంత్రణకు అధికారులు అమలు చేస్తున్న ప్రయోగాలేవీ ఫలితాలివ్వడంలేదు. ఇసుక రవాణా పెంచేందుకు లారీల ఎన్‌రోల్‌మెంట్‌తోపాటు క్వారీల వద్ద రాత్రి 9గంటల వరకు లోడింగ్‌కు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి వారం కావస్తున్నా ఇసుక ధరలు మాత్రం దిగిరాలేదు. ఓవర్‌లోడింగ్‌ను నివారించి వినియోగదారులకు సరసమైన ధరకు ఇసుకను అందుబాటులోకి తెస్తామని చెప్పిన అధికారులు..ధరల అదుపులోకి తేవడంలో విఫలమవ్వడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

టన్నుకు అదనంగా రూ. 800 నుంచి 1000 పలుకుతున్న ధర

రాష్ట్రంలోని వివిధ ఇసుక రీచ్‌ల నుంచి రోజుకు సగటున 60వేల మెట్రిక్‌టన్నుల ఇసుక రవాణా జరుగుతుండగా.. టీజీఎండీసీకి రోజుకు దాదాపు రూ.2.4కోట్ల ఆదాయం సమకూరుతున్నది. ఇసుక ధర టన్నుకు రూ.1200-1400వరకు ఉండగా, ఇటీవల అధికారులు ఇసుక లారీలపై దాడులతో ఇప్పుడు రూ. 2000-2200కు చేరుకున్నది. ప్రస్తుతం ఒక్కో లారీకి రూ.35 టన్నుల వరకు మాత్రమే అనుమతిస్తుండగా, ఓవర్ లోడింగ్‌కు అనుమతిస్తేనే తమకు గిట్టుబాటవుతుందని లారీయజమానులు పేర్కొంటున్నారు. దాదాపు 200-300 కిలోమీటర్ల నుంచి ఇసుకను రవాణా చేయాల్సి ఉండడంతో టీజీఎండీసీకి చెల్లించాల్సిన డీడీలు, డీజిల్, లేబర్ చార్జీలతో తడిసి మోపెడవుతున్నాయని, ఈ పరిస్థితుల్లో తాము రూ. 1200-1400లకు ఇసుకను సరఫరా చేయలేమని వారు స్పష్టం చేస్తున్నారు. టీజీఎండీసీ అధికారులు మాత్రం రవాణా శాఖ నిబంధనల ప్రకారం గరిష్ఠంగా 35 టన్నులకుమించి రవాణాకు అనుమతించే ఆస్కారం తెగేసి చెబుతున్నారు. లారీ యజమానులు తమకు నష్టం కలుగుతుందని సరఫరా తగ్గించాయని, దీనివల్ల మార్కెట్‌లో ఇసుక ధరలు తగ్గడం లేదని అధికారులు చెప్తున్నారు. అయితే ఇటు అధికారుల, అటు లారీ యజమానుల చర్